


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 4 ఫిబ్రవరి 2026 పేజీలు 8


భూ యాజమాన్యంలో...

# సరికొత్త ముందడుగు



- ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు
- భూ వివాదాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కృషి
- భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు
- జిల్లా ప్రత్యేక అధికారి, సీసీఎల్‌ఏ జి.జయలక్ష్మి

**జి కొండూరు మేజర్ న్యూస్ :** భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత సహాయంతో భూ యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) జి.జయలక్ష్మి అన్నారు. మంగళవారం జి.కొండూరు మండలం, గుర్రాజుపాలెంలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో సీసీఎల్‌ఏ జి.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ రీసర్వే ప్రాజెక్టు కింద రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భూ యజమానులకు పట్టాదారు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సీసీఎల్‌ఏ జయలక్ష్మి మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు సత్వర సేవలు అందుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన సరికొత్త పట్టాదారు పుస్తకాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ ద్వారా అత్యంత వేగంగా సేవలందేలా ఏర్పాట్లు చేశామని.. తహసీల్దార్లు, ఆర్‌డీవోలకు కూడా కొన్ని అధికారాలను బదిలీ చేసినట్లు తెలిపారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లనవసరం

మిగతా 2లో...



విజయవాడ సీపీ నేతృత్వంలో..

## 510 కిలోమీటర్ల డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర

ఎనిమిదవ రోజు ఘన విజయం

- డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 112 లేదా 1972కు తెలియజేయాలి
- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు
- డ్రోన్లు, 12,000 సీసీ కెమెరాలు, న్యాట్‌గ్రిడ్ డేటాబేస్ ద్వారా నగరంపై ఉక్కుపాదం

2



## వీఎంసీలో 9 గ్రామాలు విలీనం చేయాలి




- రూరల్ గ్రామాల సమస్యలకు వీఎంసీలో విలీనమే పరిష్కారం
- తిరుమల లడ్డూ అంశంలో రాజకీయాలు సరికాదు
- సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి అరెస్ట్ సమంజసమే
- రాజకీయాల్లో భాషా నియంత్రణ అవసరం
- ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ చేశారు. గతంలో ఈ గ్రామాలు ఉమ్మడి

# వీఎంసీలో 9 గ్రామాలు విలీనం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా జిల్లాలో ఉన్న సమయంలో తగిన నిధులు అందేవని, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో ఉండటంతో నిధుల కొరత ఏర్పడి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలం నున్న పంచాయతీ పరిధిలో నున్న బైపాస్ రోడ్డు అభివృద్ధికి 2.36 కోట్ల రూపాయలు, విజయవాడనుజివీడు రోడ్డులో 10వ కిలోమీటర్ నుంచి 16వ కిలోమీటర్ వరకు రోడ్డు పనుల కోసం 2.70 కోట్ల రూపాయలు, మొత్తం 4.36 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామవరప్పాడు వంటి గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, మురుగునీటి సమస్యతో పాటు తాగునీటిలో టిడిఎస్ స్థాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ రూరల్‌లోని తొమ్మిది గ్రామాలను వీఎంసీలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. నున్న సెంటర్ విస్తరణ కోసం మరో 4.5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రిని కోరామని, త్వరలోనే ఆ నిధులు కూడా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నున్న సెంటర్ వద్ద రోడ్డు వెడల్పు కేవలం 30 నుంచి 35 అడుగుల వరకు మాత్రమే ఉండటంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని 80 నుంచి 90 అడుగుల వరకు విస్తరించడమే లక్ష్యమని చెప్పారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, అందరికీ నచ్చజెప్పి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. వీఎంసీలో విలీనం చేస్తే పన్నులు పెరుగుతాయనే అపోహలు అవసరం లేదని... సీఆర్‌డీఏ పరిధిలో ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన పన్నులు అమలులో ఉన్నాయని తెలిపారు. తిరుమల లడ్డూ అంశంలో రాజకీయాలు చేయడం సరికాదని యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. దేవుడు అందరికంటే పైన ఉంటాడని, ఆయన్ను వివాదాల్లోకి లాగడం తన మనస్సాక్షికి నచ్చదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు వంటి వారిని అరెస్ట్ చేయడం సమంజసమేనని ఆయన సమర్థించారు.



రాజకీయ నాయకులు భాషా నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని, గతంలో పత్రికలు ఇలాంటి బూతు వ్యాఖ్యలను ప్రచురించేవి కావని, ఇప్పుడు లైవ్ మీడియా కారణంగా హద్దులు దాటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని పేర్కొన్న ఆయన, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఏర్పడిందన్నారు. అందుకే మల్లవల్లి, వీరపనేని గూడెం వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తున్నాయని, వాటి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. దొంగ శంకుస్థాపనలు చేయడం, కేవలం శిలాఫలకాలకే పరిమితమవ్వడం తనకు ఇష్టం లేదని, అభివృద్ధినే అజెండాగా తీసుకుని ముందుకు సాగుతానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, నున్న గ్రామ టిడిపి అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, విజయవాడ రూరల్ మండల తెలుగుయువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, మాదు శివరాంప్రసాద్, పోలా రెడ్డి సాంబి రెడ్డి, యార్కరెడ్డి కోటిరెడ్డి, బొకినాల తిరుపతిరావు, పామర్తి శ్రీనివాసరావు, మాదు మహేష్, భీమవరపు సుదీప్ రెడ్డి, నుక్కెళ్ళ సురేష్, యార్కరెడ్డి వెంకట్ రెడ్డి, పాలడుగు మల్లికార్జునరావు, రామినీడు బసవపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## భూ యాజమాన్యంలో సరికొత్త ముందడుగు

లేకుండా మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి భూమి వివరాలు తెలుసుకునేందుకు వీలు ఏర్పడిందన్నారు. రెవెన్యూ సేవలతో పాటు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు వీలుగా జిల్లాస్థాయిలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు సీసీఎల్‌ఏ జయలక్ష్మి తెలిపారు.

**గ్రామాలను వివాద రహితంగా మార్చేందుకు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను భూ యజమానులకు అందజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలకు తావుండదన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## జెడ్ సి 3 పరిధిలో సచివాలయాలను సందర్శించిన జోనల్ కమీషనర్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జెడ్ సి 3 పరిధిలో జరుగుతున్న ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలనలో భాగంగా నేడు జోనల్ కమీషనర్-3 కే.షమ్మీ సర్కిల్-3 పరిధిలోని పలు సచివాలయాలను సందర్శించారు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబ వివరాలు పేర్లు, ఆదాయం, ఆస్తులు, ఆధార్ ఈకేవైసీ సేకరించబడుతున్నాయి. ఇది 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ' వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు



చేయడానికి ఆధారంగా పనిచేస్తుంది. సర్కిర్-3 కార్యాలయ సిబ్బంది ఇంటింటీ సర్వే నిర్వహణ, మొబైల్ యాప్ ద్వారా డేటా ఎంట్రీ, డూప్లికేట్లు తొలగింపు విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు . పౌరులు తమ వివరాలు సరిగ్గా అందించి, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు పొందేలా సహకరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు వేగంగా, ఖచ్చితంగా అందేలా చేస్తూ, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిస్తామని అధికారులు తెలిపారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్ పోరంకి బ్రాంచిలో అంతర్జాతీయ క్యాట్ లెవెల్ -2 పోటీ పరీక్షల ఫలితాలలో 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయం అని పాఠశాల ప్రిన్సిపాల్ డి.రోజా ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరిలో 6 గురికి నగదు బహుమతికి అర్హత పొందారు. మిగిలిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ రోజా మాట్లాడుతూ విద్యతో వివిధ పోటుగా పరీక్షలకు ప్రోత్సాహాన్ని పాటుగా అందించడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎపుడూ ముందుంటుందని తెలిపారు. మెరుగైన సమాజం నిర్మించడంలో విద్యార్థుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని, అలాంటి విద్యార్థులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ.జి.యం మురళీకృష్ణ, ఆర్.ఐ. ధీరేంద్ర,




కోఆర్డినేటర్ సురేష్ బాబు, అకడమిక్ డీన్ రాజేష్ బాబు, ఇంచార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అందినందించారు .

# విజయవాడ సీపీ నేతృత్వంలో 510 కిలోమీటర్ల డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సత్యనారాయణపురం బీఆర్టీఎస్ రోడ్డులో, శారదా కళాశాల జంక్షన్ వద్ద "డ్రగ్స్ వద్దు ఆరోగ్యమైన సమాజం కావాలి" అనే నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 510 కిలోమీటర్ల డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర ఎనిమిదవ రోజు మంగళవారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సైకిల్ యాత్రలో పాల్గొని, ప్రజల్లో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పరిపాలనలో రాష్ట్రంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని, ఏ రోడ్డుపై వెళ్లినా, ఏ మహిళా కేంద్రానికి వెళ్లినా గంజాయి ప్రభావం స్పష్టంగా కనిపించేదని, నేషనల్ ప్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం 20192024 మధ్యకాలంలో భారతదేశంలో గంజాయి వినియోగం అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, దీని కారణంగా రాష్ట్రం దేశవ్యాప్తంగా క్రైమ్ రికార్డుల్లోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం, స్పష్టమైన ఆదేశాలు, అలాగే సమర్థవంతమైన పోలీస్ యంత్రాంగం, నిబద్ధత కలిగిన అధికారుల కృషితో నేడు పరిస్థితి పూర్తిగా మారిందని, గంజాయి నియంత్రణపై తీసుకున్న కఠిన చర్యల వల్ల రాష్ట్రంలో క్రైమ్ రేటు దాదాపు 70 శాతం వరకు తగ్గడం ఒక చారిత్రాత్మక విజయం అని, గతంలో గంజాయి మత్తులో ఉన్న యువత తల్లిచెల్లిపెద్దల తేడా కూడా తెలియని స్థితికి వెళ్లేదని, కుటుంబ వ్యవస్థ, సమాజ భద్రత తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. అలాంటి దుర్భర పరిస్థితులను నేడు పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చామని, ఇది ప్రజలందరూ గర్వపడాల్సిన విషయం అని, విజయవాడ నగరంలో కమిషనర్ రాజశేఖర్ బాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత డ్రోన్లు, 12,000 సీసీ కెమెరాల నిఘాతో, పాత ఇళ్లు, పాడుబడ్డ పార్కులు, మారుమూల ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించిన గంజాయి బ్యాచ్‌లు, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తిగా అణిచివేసినట్లు అన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన వారిలో చాలా మందిని సరైన మార్గంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో రిహ్యాబిలిటేషన్ సెంటర్లకు పంపించామని, శిక్షతో పాటు సంస్కరణ కూడా ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన లోపాలు, సమస్యలను ఈ 20 నెలల ఎన్డీఏ పరిపాలనలో గణనీయంగా నియంత్రించగలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు. నేడు మహిళా పోలీస్ అధికారులతో కలిసి 500 కిలోమీటర్లకు పైగా సైకిల్ యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని, ఈ ఉద్యమంలో పోలీస్ సిబ్బంది, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, మంత్రులు అందరూ ప్రజల మధ్యే ఉండి బాధ్యతగా పాల్గొంటున్నారని, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులుప్రజాప్రతినిధులుప్రజలు అందరం కలిసి ఈ పోరాటాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఈ డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర 34 రోజుల పాటు కొనసాగుతుందని, ఐదు మంది మహిళా పోలీస్ అధికారులు సైకిళ్లపై ప్రయాణిస్తూ 510 కిలోమీటర్ల మేర ఎన్టీఆర్ జిల్లా అంతటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 29 ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, పోలీస్ శాఖగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకంగా 2018 నుంచి నేటి వరకు డ్రగ్స్ నియంత్రణ చర్యలు మరింత కఠినంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కాలంలో 2,515 మందిని డ్రగ్స్ కేసుల్లో అరెస్ట్ చేయడం జరిగిందని, డ్రగ్స్‌కు బానిసలైన వారిని విడుదల చేసిన తర్వాత మళ్లీ ఆ దారిలోకి వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు పంపించి దాదాపు 200 మందికి కౌన్సెలింగ్, అవసరమైన మెడికేషన్



అందించామని అన్నారు. ఇది కేవలం పోలీస్ కార్యక్రమం మాత్రమే కాకుండా భారీ స్థాయి సామాజిక బాధ్యత ఉద్యమం అని, నగరంలోని అన్ని హాట్‌స్పాట్లలో కార్డ్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిఘా పెంచినట్లు, ఈ ఉద్యమంలో ఆటో డ్రైవర్స్ అసోసియేషన్, ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అసోసియేషన్, ఎన్జీవోలు, బ్యాంక్ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, విద్యార్థులు అన్ని వర్గాలను భాగస్వాములుగా చేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాదిన్నర కాలంలో డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంలో కీలక పాత్ర పోషించిన 23 మందిపై పీడీ యాక్ట్ ప్రయోగించి ఏడాది పాటు జైలుకు పంపామని, డ్రగ్స్ విషయంలో ఏ పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకే యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా బొండా ఉమామహేశ్వర రావు పోలీస్ శాఖకు ఎప్పటికప్పుడు అందిస్తున్న సహకారం వల్లే, ఈ నియోజకవర్గంలో అవాంఛనీయ సంఘటనలు తగ్గించగలుగుతున్నామని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ర్యాలీలో అడ్మిన్ డిసిపి, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, రిటైర్డ్ పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు సహా సుమారు 3,000 మంది పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు.

### వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశానికి హాజరై

## శ్రీవారి లడ్డు కల్తీపై చర్చించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశానికి వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరై శ్రీవారి లడ్డు ప్రసాదం సిబిఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన సిట్ నివేదిక పై చర్చించాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రతి సమస్యకు కులరంగుతో రచ్చ చేయాలని వైసిపి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రెచ్చగొట్టి గొడవలు సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ నాయకుల కుటిల ప్రయత్నాలను కూటమి నాయకులు తిప్పి కొట్టాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయాన్ని అదేదో గుడి అదేదో లడ్డు అంటూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరిని కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో కల్తీ నెయ్యితో లడ్డు తయారీ, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అంశాలను చర్చించాలని తీర్మానించడం అభినందనీయమని జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు పేర్కొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి చేయూత



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గంజాలవారిపాలెంలో జనవరి 23వ తారీకు సాయంత్రం గ్యాస్ లీకేజ్ తో సర్వస్వం కోల్పోయిన కారు డ్రైవర్ పేరం విజయ్ కుమార్(38) కుటుంబానికి మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ చేయూత అందించారు. గంజాలవారిపాలెం చెందిన పేరం విజయ్ కుమార్ తన భార్య ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. జనవరి 23 తారీకు సాయంత్రం ఇంటిలో గ్యాస్ లీకేజ్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోయింది. పిల్లలు పుస్తకాలతో సహా మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయింది.రెండు లక్షలకు పైగా నష్టం కలిగింది. కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సహాయ కార్యక్రమాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేసింది. బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బట్టలు, బియ్యం,వంట సోమాగ్రి,నగదును అందించారు. చలమలశెట్టి చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించిందని మిగిలిన స్వచ్ఛంద సంస్థలు దాతలు కూడా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ నిధులతో బాధిత కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేసి అందించాలని జిల్లా కలెక్టర్ ను బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు పేరం రాజు, కొల్లా వెంకట రాంబాబు, కోమిరిపాలెం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత ఈనెల 6వ తేదీన కురుమద్దాలిలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. పామర్రులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్ రాజా స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులతో కలిసి జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు గలవారు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ, ఫార్మసీ విభాగాల్లో ఉత్తీర్ణత ఆయన స్త్రీ, పురుష అభ్యర్థులు వారి అర్హతను బట్టి ఉద్యోగాలు సాధించుకోవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 6వ తేదీ నిర్వహించనున్న జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, జస్ట్ డయల్ లిమిటెడ్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీస్, పేటీఎం సర్వీసెస్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, మోహన్ స్పిన్టెక్స్, కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. వివరాల కోసం 7981368429, 8885159008 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునన్నారు. జిల్లా ప్లేస్మెంట్ అధికారి తుర్లపాటి మధు, ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అధికారి టి.మనోజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయాల సునాయాసం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివితే సునాయాసంగా విజయాలు సాధించవచ్చని అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలకలపూడి మున్సిపల్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ టీచర్ గా మారి తెల్లబల్లపై రాస్తూ విద్యార్థులను ప్రశ్నలు అడుగుతూ మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు పరీక్షల ముందు రెండు నెలల కీలకమన్నారు. మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న సాయి ప్రవల్లిక డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగ సాధించిన నేపథ్యంలో ఆమెను సత్కరించారు ఈ సందర్భంగా ప్రవల్లిక తాను విజయాలు ఎలా సాధించారో విద్యార్థులకు వివరించారు. తన సక్సెస్కు కారణం సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఏకాగ్రతతో చదువుకోవడమే అన్నారు. పదవ తరగతి నుంచి విద్యార్థులు ఒక్క ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలన్నారు. మోటివేటర్ స్టార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదిత్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి జీవితంలో ఒక మలుపు అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఉపాధ్యక్షులు బొమ్మిడి స్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మానవతా జిల్లా కో- కన్వీనర్ ముదిగొండ శాస్త్రి ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వరరావు, సహ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, తదితరులు మాట్లాడారు ఈ సందర్భంగా ప్రతిభ పాదవ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేశారు.

# రైతులు, ప్రజల హక్కులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**భూహక్కులు పరిరక్షణకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ..**

**ఆర్డీవో కె. మాధురి**






**తిరువూరు, మేజర్ న్యూస్ :** రైతులు ప్రజల హక్కులకు భరోసా కల్పిస్తూ భూ హక్కుల పరిరక్షణకు రాజముద్రతో పట్టాదారులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తిరువూరు ఆర్డీవో కె. మాధురి అన్నారు. తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం ఆర్డీవో కె. మాధురి గ్రామ సభ నిర్వహించి మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాధురి మాట్లాడుతూ భూమిని నమ్ముకుని బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది ప్రథమ కర్తవ్యం కావాలని నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని అధికార్లు పని చేసి రైతులకు కొత్త పట్టాదారుల పుస్తకాలు పంపిణీ చేయడంలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రైతులకు సంబంధించిన పాత పుస్తకాలు బ్యాంకులో ఉంటే రెవిన్యూ సిబ్బంది స్వయంగా వెళ్ళి పాత పుస్తకాలు రద్దు అయ్యాయని వాటిస్థానంలో క్రొత్తపుస్తకాలు ఇస్తున్నామని, పాతవి తీసుకుని క్రొత్త పాసుపుస్తకాలు రైతులు సమక్షంలో బ్యాంకు అధికార్లకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం లక్ష్మీపురం గ్రామంలో చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిత్యావసర వస్తువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం విజయ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్ (రైస్ మిల్)ను తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు రికార్డుల నిర్వహణ పరిశీలించి ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అక్రమాలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కె. మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు తహశీల్దార్ వై. నాగమణి, పిడిఎస్ డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసలు పిల్ల చేష్టలు ఎవరివి?



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గతంలో చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు వందల మంది గుండాలను తీసుకుని వెళ్లి అలజడి సృష్టించారు, మీవి పిల్ల చేష్టలు కావా? అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ప్రశ్నించారు. నారా లోకేష్ ని ఉద్దేశించి మీరు, నారా చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలందరూ గమనించారు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడి చేసినప్పుడు ఇవి గుర్తుకు రాలేదా జైలులో ఉండి వచ్చినా మీ బుద్ధి మారలేదు, ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. బలహీనవర్గాల మీద దాడి అని మీరు చెప్పడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది, అమర్నాథ్ గౌడ్ నుంచి పెట్రోల్ పోసి చంపేస్తే కులం కూడు పెడుతుందా అని మాట్లాడలేదా? ఇష్టం వచ్చినట్టు మాట్లాడి బిసి కార్డు తీసుకుని వస్తే సహించేది లేదు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచిస్తున్నాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో మంది మహనీయులు బీసీ, గౌడ్ కులానికి చెందిన నాయకులు నిబద్ధతతో పనిచేసిన నాయకులు ఎందరో ఉన్నారు కానీ ఇటువంటి దుస్థితి ఏనాడు రాలేదని ఆమె గుర్తు చేశారు జోక్ రమేష్ అంబటి రాంబాబులు జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూడటం కోసమే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు ఇకనైనా మనుషులుగా మారి ప్రజలు ప్రజల పక్షాన పోరాడాలని ఆమె సూచించారు.



## ఉత్సాహంగా సాగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

**పామర్రు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ సోదరుడు ప్రవాస భారతీయుడు తాడిశెట్టి సురేష్ స్థానిక పాలశీతలీకరణ కళ్యాణ మండపంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొనగా జనసేన పార్టీ పిఏసి సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు, బండ్రెడ్డి రామకృష్ణ, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ డైరెక్టర్ నల్లగోపుల చలపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ అండ్ బి డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్, కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గుడివాడ జనసేన నాయకులు సందు పవన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, జనసేన పార్టీ అధ్యక్షులు గుంపా గంగాధర్ రావు, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న రాజేందర్ సాగర్



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హనుమంతపురం గ్రామానికి చెందిన డా.కలపాల రాజేందర్ సాగర్ విద్యారంగంలో విశేష ప్రతిభ కనపరచడం ద్వారా పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ ను అందుకున్నారు. వెంకట్రామన్న గూడెం లోని హార్టికల్చరల్ కళాశాలలో 2019 నుండి 2022 నుండి 2026 వరకు కూరగాయల శాస్త్ర విభాగంలో ఆయన పరిశోధనలు చేసి పీహెచ్ డి పట్టాను పొందారు. ఆయన ప్రాథమిక విద్యను జీసస్ పబ్లిక్ స్కూల్లో (1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు) పూర్తి చేశారు. అనంతరం విజయవాడలోని అశోక్ నగర్లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అండ్ కాలేజీలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివారు. ఇంటర్మీడియట్లో బైపిసి గ్రూప్లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 2 016లో నిర్వహించిన ఏపీ ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి, విజయనగరం జిల్లా పార్వతీపురంలోని హార్టికల్చర్ కాలేజీలో (20162020) బి.ఎస్.సి హాన్స్ (హార్టికల్చర్) పూర్తి చేశారు. అనంతరం ఐసిఏఆర్ జేఆర్ఎఫ్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి వెంకటరామన్నగూడెంలోని హార్టికల్చర్ కాలేజీ కూరగాయల శాస్త్ర విభాగంలో ఎం.ఎస్.సి కి ఎంపికయ్యారు. 2023లో నిర్వహించిన ఏఎస్ఆర్బీ నెట్ పరీక్షలో 68.14 శాతం మార్కులతో అర్హత సాధించారు. 2022 లో ఐకార్ ఎస్ఆర్ఎఫ్ ఎగ్జామ్ రాసి కాలేజి ఆఫ్ హార్టికల్చర్ వెంకట్రామన్నగూడెం లో 2022 నుంచి 2026 వరకు కూరగాయల శాస్త్ర విభాగంలో పీహెచ్డీ పూర్తి చేశారు. ఎం.ఎస్.సి సమయంలో బిట్టర్ గార్డ్ (కాకర) పై పరిశోధన నిర్వహించిన ఆయన, పీహెచ్డీ స్థాయిలో భెండీ (లేడీస్ ఫింగర్, బెండకాయ) పంటపై పరిశోధన చేయడం ద్వారా పీహెచ్ డి పట్టా పొందారు.

గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఈ స్థాయి విద్యా విజయాలు సాధించిన డా.రాజేందర్ సాగర్ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా తన విద్యా ప్రస్థానంలో సహకరించిన అందరికీ డా.కె.రాజేందర్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. తన విద్యాభ్యాసానికి పునాది వేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన తల్లిదండ్రులు కె. ప్రేమ సాగర్, కె. రాజశ్రీ ల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఎం.ఎస్.సి సమయంలో మార్గనిర్దేశం చేసిన డా.వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.కె.ధనుంజయరావు, వెంకటరామన్నగూడెం హార్టికల్చర్ కాలేజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా. బి.రమేష్ బాబు, పిహెచ్డి పరిశోధనలో మార్గనిర్దేశం చేసిన డా.ఈ.పద్మకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా పిహెచ్ డి పట్టా అందుకున్న డా.కె.రాజేందర్ సాగర్ ను స్థానిక ఎంపిటిసి సభ్యుడు, మండల వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు పైడిముక్కల రవీంద్ర, పలువురు గ్రామస్తులు అభినందించారు.



## టెండర్లపై హైకోర్టుల తీర్పులు అమలు చెయాలని సమ్మె

**గన్నవరం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికులంతా పాల్గొనాలని సిఐటియు గన్నవరం మండల కన్వీన ర్ బి తాతబ్బాయి పిలుపు నిచ్చారు. గన్నవరం మండలం లోని గన్న వరం కేసరపల్లి, బుద్దవరం, ముస్తాబాద్ తదితర గ్రామ పంచాయతీలలోని కార్మికు లతో తాతబ్బాయి మాట్లాడుతూ 132,142,680 జిఓ లు అమలు తో పాటు, టెండర్లు పై హైకోర్టు ల తీర్పులు అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సమ్మె లో పంచాయతీ కార్మికులు పాల్గొనాలని కోరారు. అదే విదంగా కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో కార్మికుల ప్రయోజనం కోసం పోరాడి సాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి ఆ స్థానం లో ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె లో పంచా యతీ కార్మికులు అందరు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు, ఏడుకొండలు, పంచాయతీ కార్మికులు మామిడి గణేష్, రాంబాబు, శ్రీను, నాగమణి పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యాకమూరు గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో నూతనం గా 382 మంది రైతులకు ప్రభుత్వ చిహ్నంతో కూడిన పట్టాదారు పాసుపు స్తకాలు అందజేశారు. ఈ పుస్తకాలపై ఎటువంటి రాజకీయ పార్టీల చిహ్నాలు, పేర్లు లేకుండా ప్రభుత్వ అధికార ముద్రలతో పంపిణీ చేస్తున్నామని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులకు అవస రమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తూ వారికి అండగా నిలబ డుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలలలో అందించిన పథకాలు, అభివృ ద్ధి కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్, తహసిల్దార్ కుసుమకుమారి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ డైరెక్టర్ శనివారపు కృష్ణ సుమన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి బ్రాంచ్ నూతన ఐసీయు కమిటీ ఎన్నిక

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ అవనిగడ్డ బ్రాంచ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఐసియు జనరల్ సెక్రెటరీ కిషోర్ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు. బ్రాంచి యూనియన్ జనరల్ సెక్రెటరీగా టి. నాగ శశిధర్, అధ్యక్షులుగా సుభాన్, జాయింట్ సెక్రెటరీగా ఇర్ఫాన్, ఉపాధ్యక్షులుగా బి. మౌనిక, ట్రెజరర్ గా ఎం. హెచ్. పని రాజు, కమిటీ సభ్యులుగా జె. శ్రీనివాస్, ఏ. ప్రేమ్ పోనిక్స్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసియు నాయకులు స్వామినా థన్, మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివాలయ వార్షికోత్సవ వేడుకలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మేడూరు గ్రామ శివారు దూళిపూడిపా లెం గ్రామంలో శివాలయం 6వ వార్షికోత్సవ వేడుకలు అ త్యంత వైభవంగా నిర్వహించా రు. ఈ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిము క్కల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ మంత్రి నుండి మం జూరైన ఆర్థిక సహాయం చెక్కు లను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళ వారం స్వయంగా లబ్ధిదారు లకు అందజేశారు. గ్రామానికి చెందిన పేటేటి అశోక్ కు 51,192 రూపాయలు చెక్కును, ఇమడాబత్తిన సుబ్రహ్మణ్యేశ్వరరావుకు 1,04,955 రూపాయల చెక్కును స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేర్వేరు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మామి ళ్ళపల్లి గ్రామంలో పా మర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వేర్వేరు కుటుంబాలను మంగళవారం పరామ ర్శించారు. గ్రామానికి చెందిన బోలెం వీరబా బు అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా కుమార్ రాజా ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చిగురుపాటి రాజేంద్ర బాబు తల్లి ఇటీవల మరణించిగా వారి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు లింగమనేని బాబూరావు, చిగురుపాటి వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## శాఖలన్ని సమన్వయంతో పని చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శాఖలన్ని సమన్వయంతో పని చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం శాఖాధిపతులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించరాదని, ప్రజల కు దోమల వల్ల అనారోగ్య సమస్య లు తలెత్తకుండా యాంటీ లార్వే ఆపరేషన్లు నిర్వహిస్తుండాలని, సైడ్ కాలు వలో పూడికలను ఎప్పటికప్పుడు తీసేయాలని, ప్రతిరోజు ప్రజల ఇంటి వద్ద తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, శాఖలన్ని సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని, జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు.

## సమీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు నిర్వహిస్తున్న సమీక్ష త కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని ఘంటసాల ఎంపిడివో డి.సుబ్బారావు అన్నారు. మండలంలో జరుగుతున్న సమీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే)లో మండల పరిధిలోని గోగినేనిపాలెం, వేము లపల్లి, పాపవినాశనం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది మంగళవారం నిర్వహిస్తున్న సర్వేను ఎంపిడివో సు బ్బారావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సమీకృత కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యులు. వారి వృత్తులు, ఆదాయం, నివాస గృహాల స్థితి గతులు, విద్య, ఉపాధి అవకాశాలు, తదితర అంశాల పై సచివాలయ ఉద్యోగులు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఓలు బి.అశ్విన్ కుమార్, ఆర్.సురేష్, షేక్ అన్వర్ షరీఫ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతో కష్టపడిన వారికి ఉజ్వల భవిష్యత్



**పామర్రు మేజర్ న్యూస్ :** కృషి పట్టుదలతో కష్టప డిన వారికి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొ న్నారు. అందుకు ఉదా హరణ మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన కోదాటి సూర్య తేజ అని అన్నారు. కాజ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కోదాటి నాగభూషణం కుమారుడు కోదాటి సూర్య తేజ కష్టపడి చదివి గ్రూప్ – 1 లో డీఎస్పీగా ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సూర్య తేజ తన తండ్రి నాగభూషణంతో కలిసి పామర్రు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కుమార్ రాజా సూర్యతేజను అభినందించి దుశ్శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు రా అన్న కాలంలో మరింత ఉన్నత శిఖరానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## యాకమూరులో సిఎంఆర్ఎఫ్ చెక్ అందించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరి ధిలోని యాకమూరు గ్రామంలో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమా ర్ రాజా మంగళవారం లబ్ధిదారునికి అందించారు. గ్రామానికి చెందిన కానుకొల్లు శ్రీనివాసరావుకు 20వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 17న డివార్మింగ్ డే నిర్వహించాలి

**మొవ్వ మేజర్ న్యూస్:** ఈనెల 17వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్స వం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో,అంగన్వాడీ కేంద్రాలలో, కాలేజీలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఆల్బెండజోల్-400ఎం.జి. మందు బిళ్ళలను ఒకటి నుంచి 19 సం.ల వయస్సు గల బాలబాలికలకు పంపిణీ చేసి నులిపురుగులను నిర్మూలించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ సి.హెచ్.రాజేశ్వరి ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లకు సూచిం చారు. మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో మం గళవారం ఆశాడేసందర్భంగా నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ మండలంలోని 16 సచివాలయాల్లోవైద్య సిబ్బంది ఈ కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై ద్యాధికారి డాక్టర్ సాయికిరణ్ (నిడుమోలు), గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు,పి.హెచ్.ఎన్. డి. శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**మైలవరం, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మైలవరం మండల ఐక్య ఉపాధ్యాయ శాఖ ( యూటీఎఫ్) ఆధ్వ ర్యంలో శాసనసభ్యుని వారి కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీని వెంటనే ఏ ర్పాటు చేయాలని, మధ్యంతర భృతి 29% ఇవ్వాలన్నారు. మెమో 57 ప్రకా రం 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ పునరుద్ధించాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే ఉద్యోగులందరికీ విడుదల చేయాలని కోరా రు. ఇంకా పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ కోశాధికారి కె గంగ రాజు, మైలవరం మండల శాఖ అధ్యక్షులు ఎం తిరుపతి రావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి వాడవల్లి వసంతరావు, మండల కోశాధికారి జి రామకృష్ణ, ఏ శ్రీను, వై జాను, బి హుస్సేన్, రెడ్డిగూడెం మండలం యు టిఎఫ్ నాయకులు ఈ ఫణి కుమార్ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

### ఈవో యార్లగడ్డ వాసుకు ఘన సత్కారం

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల లో వేంచేసి ఉన్న శ్రీ బాల పార్వతి సమేత జలధీశ్వరస్వామి దేవాలయ ఎక్సిక్యూటివ్ ఆఫీ సర్గా యార్లగడ్డ శ్రీనివాసరావు ( వాసు ) 4 సం" గా పనిచేస్తూ, ఈదేవాల య విధులనుండి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు దృశ్యాలువతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. జడ్పీ మాజీ ఉపాధ్య క్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఋత్విక్కులు చావలి దుర్గాదీక్షితులు, ఆలయ అర్చకులు చావలి కృష్ణకుమార్ దంపతులు,. అటెండర్ మోపిదేవి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### వార్డు సచివాలయ ఉద్యోగులకు శిక్షణ అవసరం

**పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకుడికి ఎంప్లాయిస్ ఫెడరేషన్ వినతి**

**కొండపల్లి మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాల నుంచి పురపాలక పరిధిలోని వార్డు సచివాలయాలకు ఎంపికైన ఉద్యోగులకు సమగ్ర శిక్షణ అందించాలని గ్రామవార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షుడు ఎం.డి. జాని పాషా కోరారు.కొండపల్లి పురపాలికలో జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల సమీక్షా సమావేశానికి హాజరైన రాజమహేంద్రవరం పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకులు సి.హెచ్. నాగనరసింహారావును ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ సచివాలయాల నుంచి వార్డు సచివాలయాలకు బదిలీ అయిన ఉద్యోగులకు పురపాలక చట్టాలు, పురపాలక ఆన్లైన్ పోర్టల్తో పాటు ఆయా విభాగాల వారీగా జాబ్ చార్ట్ ప్రకారం కనీసం రెండు వారాలపాటు పూర్తి స్థాయి శిక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు పరిపాలనా కార్యదర్శులు, వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు, వార్డు సంక్షేమవిద్యా కార్యదర్శులు, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు, వార్డు సౌకర్యాల కార్యదర్శులకు శిక్షణ అత్యవసరమని తెలిపారు.ఈ విషయంపై స్పందించిన ప్రాంతీయ సంచాలకులు త్వరలోనే శిక్షణకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసి వెంటనే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### సేంద్రియ జీవన ఎరువులతోనే భూమిలో ఎక్కువగా కార్బన్

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల, కొత్త పల్లి గ్రామంలో కే.వీ.కే సమన్వయ కర్త డా.డి.సుధారాణి పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం అవగాహన వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులతో పాటు పచ్చి రొట్ట, సేంద్రీయ, జీవన ఎరువులు వినియోగించు విధానాన్నీ రైతులకు తెలిపారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. వెంకట లక్ష్మీ మాట్లాడుతూ పచ్చి రొట్ట, పశువుల ఎరువు వేయడం వలన నేలలో సేంద్రీయ కార్బనం శాతం పెరుగుతుంది. జీవన ఎరువులు వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో వరి, మినుము, కూరగాయ మొక్కలకు ఇతర పంటలకు వినియోగించు కోవచ్చన్నారు. నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, నేలలో ఉన్న పోషకాలు, మొక్కలకు పోషకాలు అందించడంతో భూమిలో సారవంతం పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారిణి అనూష, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అహమ్మద్ రైతులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం




**మైలవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మై భారత్ కార్యక్రమం భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం ఈనెల మూడవ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరుగనుంది. మొదటి రోజు కార్య క్రమంలో భాగంగా స్టేట్ యన్.యస్.యస్ ఆఫీసర్ డా.యమ్.సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల యువత మధ్య సాంస్కృతిక అవగా హన, జాతీయ సమగ్రతను, 'ఏకభారతం-శ్రేష్ఠ భారతం' స్ఫూర్తిని పెంపొం దించడానికి రూపొందించబడింది. అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువకులు వేరే రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, జీవనశైలి, సామాజిక-ఆర్థిక అంశాలను ప్రత్యక్షంగా అనుభవిస్తారు అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్ర నుండి 37 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు, వారికి ఆంధ్ర రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సామాజిక జీవన విధానం గురించి అవగాహన పొందుతారు అన్నారు. కేరళ రాష్ట్ర నుండి వచ్చిన యువతతో పరస్పర సంభాషణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వర్క్షాపులు, చర్చా వేదికల ద్వారా జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోనున్నారు., ఆంధ్రలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత గల ప్రాంతాలను సందర్శించి, రాష్ట్ర అభివృద్ధి నమూనాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలు విధానాలపై అవగాహన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావన, భిన్నత్వం లో ఏకత్వం అనే ఆలోచన మరింత బలపడిందని, ఇలాంటి కార్యక్రమాలు యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కోఆర్డినేటర్ వినోద్, ఎన్టీఆర్ జిల్లా యన్.యస్.యస్. ఆఫీసర్ డా.రమేష్, ఎ.పి.యస్.యస్.డి.సి. కళాశాల అసిస్టెంట్ యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శీలం ఉమ మహేశ్వర రెడ్డి, కేరళ రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



**మైలవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికి రూ.12,94,28,640లు కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాజాగా 51 మందికి రూ.35,57,810లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది. మైలవరం పట్ట ణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెం కట కృష్ణప్రసాదు చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో మంగళవారం లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడు తూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుం బాలకు సీఎంఆర్ఎఫ్ సహాయం నిజమైన భరోసాగా నిలుస్తోందన్నారు. పేదల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని, అర్హులైన ఒక్కరికీ కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వ సహాయం తప్పకుండా అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెడ్డిగూడెం మండలంలోని 9 మందికి రూ.2.77 లక్షలు మైలవరం మండలంలోని 10 మందికి రూ.3.27 లక్షలు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.4.07 లక్షలు, ఇబ్రహీం పట్నం మండలంలోని 7గురికి రూ.3.10 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని ముగ్గురికి రూ.72వేలు, మొత్తం 38 మందికి రూ.13.96 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఇవికాక మరో 13 మందికి రూ.21.61 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడిం చారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతులకు రాయితీలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ పేర్కొన్నారు. ఏపీ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ సమా వేశం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా కలిసి పోరాటం చేయాల ని సూచించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన రా యితీలను చెల్లించడంలో విఫలమయిందని విమ ర్శించారు. 2025-26 సంవత్సరంలో ఖరీఫ్ సీజ న్కుగాను వరి ధాన్యం తోలిన రైతులకు హమాలీ, ట్రాన్స్పోర్ట్ చార్జీలు వెంటనే చెల్లించాలని డిమా డ్చేశారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు జనవరిలో ఇవ్వనొసిన పైకము ఇంకా ఇవ్వలేదని, వెంటనే చెల్లించాలని కోరారు. చేశారు.రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వవాలన్నారు. ప్రకృతి విపత్తుల తో పంట నష్ట పోయిన రైతాంగానికి ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు. బ్యాంకులలో వ్యవసాయ రుణాలు తీసుకొని సకాలం లో చెల్లించిన రైతులకు 4% వడ్డీ రాయితీ చెల్లించాలన్నారు. వాణిజ్య పంటలు, ఉద్యానవన పంటలు పండించిన రైతులకు ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, నియోజకవర్గ అధ్యక్షులు వేమూరి రత్నగిరి రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, రైతునాయకులు కొర్రపాటి ముఖర్జీ, చంద్ర సుబ్బారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, బండి రామ కృష్ణా, వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు, సురేష్, నక్క శ్రీనివాసరావు, హేమార్జున లు పాల్గొన్నారు.



## అక్షరాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

**మొవ్వ మేజర్ న్యూస్:** గ్రామాలలో నిరక్షరా స్యులు ఉండరాదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని అధిగ మించి ప్రతి ఒక్కరికి విద్యా బోధన చేసి అక్షరా స్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ డి. సుహాసిని సూచించారు.ఎంపీడీఓ కార్యాలయంలో సచివా లయవెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు మంగళ వారం నిర్వహించిన సమావేశంలో మండలం లోని 16 సచివాలయాలలో నిర్వహించిన సర్వే ద్వారా 614 మంది నిరక్షరాశ్యులుగా ఉన్నట్టు తేలిందని వారిని తీర్చిదిద్దేందుకు వెలుగుసంస్థ లో పనిచేస్తున్న 97 మందిని బుక్ కీపర్ లు వాలంటీర్లుగా కొనసాగి రాత్రిపూట విద్యాబోధన చేసి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా దీనికోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ లో నిరక్షరాస్యులు వివరాలను రిజిస్ట్రేషన్ చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎన్.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# జాతీయ సమ్మెను జయప్రదం చేయండి..



**వత్సవాయి మేజర్ న్యూస్ :** వత్సవాయి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరికృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చేల లేబర్ కోడ్ లను తెచ్చింది. దీని వలన కార్మికులు ఇప్పటికే ఉన్న హక్కులను కోల్పోతారు. కావున లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, కార్మిక చట్టాల అమలు చేయాలని 20 ఏళ్లగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం చెల్లించడం లేదు. చట్ట బద్ధమైన సౌకర్యాలు అమలు జరగడం లేదు. అనారోగ్యం పాలైనా, కుటుంబంలో ఎవరికైనా సుస్తీ చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదు. 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తున్నది. మోటివేషన్ చేస్తే చాలు అనే పేరుతో నియమించిన ఆశా వర్కర్లు నేడు అన్ని రకాల పనులు ఊపిరి సలపకుండా చేయాల్సి వస్తుంది. ఆశాల ఆందోళన ఫలితంగా వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్స్, ఇన్సూరెన్స్, వయోపరిమితి పెంపు. గ్రాట్యూటీ జీఓలు ప్రభుత్వం విడుదల చేసింది. కానీ సాధారణ సెలవులు, మట్టి ఖర్చులు తదితర డిమాండ్స్ అంగీకరించినప్పటికీ నేటికి జీఓలు విడుదల కాలేదు. లేబర్ కోడ్స్ రద్దుచేయాలి. కార్మిక చట్టాలను పటిష్ట పరచాలి. కనీస వేతనం ఇవ్వాలి. పర్మినెంట్ చెయ్యాలి. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమయిన సౌకర్యాలు కల్పించాలి. ఆశా వర్కర్ల నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలి. సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి. ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలి. ప్రజా సంపదను కాపాడాలి. ఆశాలకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జి నాగేశ్వరి కార్యదర్శి కే శ్రీ లక్ష్మి, కిరణ్ కుమారి, శైలజా, సుజాత, జానకి,ఉమా, రాధ, సౌజన్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## పురిటిగడ్డలో రైతులకు పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతు ఆస్తి పొలం పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటో వేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో గ్రామ సచివాల యం వద్ద రైతులకు పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చట్టప్రకారం పాస్ బుక్స్ జారీ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం మినహా ఏ ప్రభుత్వమూ సీఎం ఫోటోలతో పాస్ బుక్స్ ప్రింట్ వేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ తన ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రద్దు చేసి చట్టప్రకారం ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు ముద్రించి పాస్ బుక్స్ విలువ పునరుద్దరించిందన్నారు. దీంతోపాటు రైతులకు పాస్ పుస్తకాల జారీకి ముందే ఎలాంటి తప్పులు లేకుండా అన్ని వివరాలు సక్రమంగా ఉన్న పాస్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు సమర్థవంతమైన రెవిన్యూ సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి రమ్య, ఇంచార్జి తహసీల్దార్ జి.శ్రీలత, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, ఆర్బి ఘంటసాల కృష్ణమోహన్, రీ-సర్వే డీటీ చిన్నం నీలిమ, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని నానీ, ఎస్ఐ ఆంజనేయులు, రాజులపాటి జగదీష్, వీఆర్ఓలు కళ్లేపల్లి బేబీ, శ్రీనివాస్, ప్రశాంత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ద్వారా కీలక సమస్యలకు పరిష్కారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజా దర్బార్ ద్వారా కీలక సమస్యలకు పరిష్కారం చూపినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని రెవిన్యూ హాలులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, ప్రజల నుంచి 29 అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి, ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కారాలు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ప్రజా దర్బార్ దృష్టికి 344అర్జీలు రాగా, వాటిలో 210 పరిష్కారం చేశామన్నారు. 125 అర్జీలు పరిష్కార దిశగా ఉన్నాయని, తొమ్మిది అర్జీలు రీ-ఓపెన్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజా దర్బార్ ద్వారా మోపిదేవి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 14 మంది కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించినట్లు తెలిపారు. నరసింహాపురంలో 100కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరిగిందన్నారు. పాదాలవారిపాలెంలో రెండు ట్రాన్స్ఫార్మర్ల రిపేర్ కారణంగా నెలకొన్న లో-ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం చూపించినట్లు తెలిపారు. నరసింహపురం రోడ్డులో శుక్రవారం సంత జరిగే సమయంలో ఎదురవుతున్న సమస్యకు పరిష్కారం చూపామన్నారు. నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెంలో గ్రామ ప్రజలకు పంచాయతీ ద్వారా సురక్షిత త్రాగునీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన 24 గంటల విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇలా కీలక సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఉత్తమ వేదికగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ మరియాదేవి, డీఈఈలు, ఏఈఈలు, మండల అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలంపల్లి ఆనకట్ట మరమ్మత్తులకు 21.50 కోట్లు మంజూరు చేయాలని వినతి



**వత్సవాయి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** పోలంపల్లి ఆనకట్ట మరమ్మత్తులకు 21.50 కోట్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వాటర్ రిసోర్సెస్ డిపార్టుమెంటు (జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి) సాయిప్రసాద్ కోరిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ పరిధిలోని మునేరు పాత ఆనకట్ట మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆనకట్ట మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం రూ.21.50 కోట్ల అంచనా వ్యయంతో నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ పనులు పూర్తయితే వత్సవాయి మండలంతో పాటు పరిసర గ్రామాల్లోని రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ నేపథ్యంలో, ఈరోజు అమరావతిలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్నేరు పాత ఆనకట్ట యొక్క ప్రస్తుత పరిస్థితి, మరమ్మతుల అవసరం, రైతులకు కలగబోయే ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. ఆనకట్ట మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఈ ప్రతిపాదనకు అనుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మున్నేరు పాత ఆనకట్ట పునరుద్ధరణ పూర్తయితే, వేలాది ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందడంతో పాటు రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం, అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు.

## టీడీపీ నేతపై వైసీపీ కార్యకర్త మద్యం మత్తులో దాడి

**జి కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకునిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గంజాయి సభ్యుడు దాడి చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జి.కొండూరు మండలం గడ్డమడుగు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిరెడ్డి సురేష్, తన స్నేహితులతో కలిసి బొర్రగూడెంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో తిరునాళ్లకు వెళ్లి వస్తుండగా, సోమవారం రాత్రి మైలవరం పట్టణంలో వైసీపీ సభ్యుడు గంజాయి సేవించి వీర విహారం చేశాడు వెల్వడం గ్రామానికి చెందిన వైసీపీ సభ్యుడు వేముల గోపి (26) గంజాయి మత్తులో ఉండి సూదిరెడ్డి సురేష్, అతని స్నేహితులపై దాడి చేశాడు. రాయితో తలపై, మెడపై బలంగా కొట్టాడు. దీంతో సురేష్ తలకు, మెడపై రక్తస్రావమై తీవ్రంగా గాయాలయ్యాయి. మరో వ్యక్తి చిన్ని గిరిరాజుకు స్వల్పగాయమైంది. కారులో ఉన్న పసుపు కండువా చూసి అతను కావాలని గొడవ పెట్టుకుని దాడి చేసినట్లు బాధితుడు సురేష్ తెలిపాడు. సురేష్ను మైలవరం పోలీసు వారు నిందితుడిని అదుపులోకి తీసుకొని సురేష్ను మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

**పెడన, మేజర్ న్యూస్ :** మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో గల స్థానిక 6వ వార్డు లోని రేష్మ ఇంటి వద్ద నుంచి షేక్ అబ్దుల్ రషీద్ ఇంటి వద్ద వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని మున్సిపల్ వైసీపీ సీనియర్ కౌన్సిల్ సభ్యుడు కటకం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు తమ తోటి కౌన్సిల్ సభ్యులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లు తప్పక పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ రోడ్డు నిర్మాణ ఖర్చు సుమారు 1లక్ష 5వేలు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యూం బాబులాల్, 6 వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ గఫార్, ఏత కాగిత సీతారామాంజనేయులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలంకారీ క్లస్టర్ ఏర్పాటులో అవరోధాలను తొలగించాలి

**పెడన, మేజర్ న్యూస్ :** కులమతాలకు అతీతులుగా పనిచేస్తున్న వేలాదిమంది కలంకారీ కార్మికుల కష్టాలు తీరాలంటే క్లస్టర్ ఏర్పాటు ఎంతో అవసరమని అటువంటి క్లస్టర్ నిర్మాణానికి ఉన్న అవరోధాలు వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్కు పెడన కలంకారి అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కలంకారి క్లస్టర్ సభ్యులు,బీసీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక ప్రకటనలో మాట్లాడుతూ వేలాది మంది కార్మికులకు ఉపయోగపడే కలంకారి క్లస్టర్ ఉన్న అవరోధాలు ప్రభుత్వ సహాయంతో తొలగించి క్లస్టర్ నిర్మాణాన్ని త్వరలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కలంకారీ ఆర్టిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బళ్ల ప్రసాద్,కార్యదర్శి జంపాన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రులోని పి-4 కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం సాయంత్రం లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిధిలోని ఉండ్రపూడి గ్రామానికి చెందిన మండ పాక కృష్ణమూర్తికి రూ.71,491లు, తోట్లవల్లూరు మండలం పాముల లంక గ్రామానికి చెందిన చింతగుంట వెంకటరమణకు రూ.23,400లు వంతున మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామ లింగేశ్వర రావు, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబులతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక, శ్రామిక సంఘాలతో పాటు ఇన్సూరెన్స్ ఉద్యోగ సంఘాలు కూడా పాల్గొనాలని ఐసియు జనరల్ సెక్రెటరీ కిషోర్ పిలుపు నిచ్చారు. మంగళవారం అవనిగడ్డ ఎల్ఐసి బ్రాంచ్కి విచ్చేసిన ఆయన ఇన్సూరెన్స్ సంఘాలతో సమావేశమై సమ్మెలో భాగస్వాములు కావలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సమ్మెకుసంబంధించిన కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు.

## నివేదికలో నిజాలు దిగ్భ్రాంతి కలిగించాయి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ద్వారా తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో బయటపడిన నిజాలు దిగ్భ్రాంతి కలిగించాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోనే లడ్డు కల్తీ వ్యవహారంలో నివేదిక వస్తే చర్యలు తీసుకోకపోగా, ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసీపీ నాయకులు సిగ్గు వదిలి ప్రజలను మభ్య పెట్టే విధంగా మాట్లాడుతూ, వీధి పోరాటాలకు దిగటం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతి పవిత్రత కాపాడాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీం పవన్ ప్రయత్నం చేస్తుంటే వారిపైనే అసత్య ప్రచారాలు సాగిస్తూ దొంగే దొంగా అని అరిచిన చందాన వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు సామాన్య భక్తులను సైతం విస్మయానికి గురి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రజానీకం వాస్తవాలను గమనించాలని కోరారు. ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించి దోషులను శిక్షించటమే కాకుండా భవిష్యత్తులో జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. మండల పరిధిలోని ఆగిన పర్రు గ్రామంలో రైతులకు మంగళవారం నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా తమ ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు సకాలంలో సాగునీరు అందించడం, అలాగే రైతుల భాగస్వామ్యంతో నీటి సంఘాలను ఏర్పాటు చేసి వారి ద్వారా సాగునీరు, మురుగునీరు కాలువలను అభివృద్ధిపరచడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాక రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులను సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో కూడా గిట్టుబాటు ధరను అందించి 24 గంటల్లోగా విక్రయించిన ధాన్యానికి నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతులు దాన్యం విక్రయించాక నగదు కోసం నెలలు తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అంతేకాక గత ఐదు సంవత్సరాల పాలనలో సాగు, మురుగునీటి కాలువలను అభివృద్ధి పరచకపోవడంతో సకాలంలో నీరందకపోవడం, అధిక వర్షాలు కురిసినప్పుడు పంటలు నీట మునగటం వంటి వాటితో రైతులు తీవ్రంగా నష్టపోయే వారని పేర్కొన్నారు. అంతేకాక రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం, భూ సర్వే నిర్వహించి సరిహద్దురాళ్ళపై కూడా ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం వంటి కార్యక్రమాలతో రైతులలో తీవ్ర అలజడి వచ్చిందన్నారు.

ఈ నేపథ్యంలో రైతులు ఏకతాటిపై తమ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకువచ్చేందుకు సహకారం అందించారని, తాము అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో పట్టాదారుపాసు పుస్తకాలను అందిస్తున్నామని, దీంతో రైతుల ముఖాలలో సంతోషం వెల్లివిరుస్తోందన్నారు. రాష్ట్ర భూమి హక్కులు పట్టాదారుపాసు పుస్తకాల చట్టం-1971, రీ సర్వే చేసిన గ్రామాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి ప్రభుత్వ చిహ్నంతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామన్నారు. అనంతరం ఈ గ్రామానికి సంబంధించి 289 నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ షాలా హెరోన్, పమిడిముక్కల తహసిల్దార్ కె.నవీన్ కుమార్, ఎండిఓ వీర్ల సీతారామరాజు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి, పెద్ద సంఖ్యలో రైతులు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునందన్ రావు టెస్కో అభివృద్ధికి కీలక పాత్ర వహించారు

## ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్







**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ చేయవలసిందేనని అంతమాత్రాన నిరుత్సాహ పడవద్దని, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి,ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హ్యాండ్లూమ్స్ కమిషనర్, టెస్కో వైస్ చైర్మన్ ఎండి శైలజ రామయ్యార్ అన్నారు. పదవి విరమణ చేసిన ఇంకా జీవితం ఎంతో ఉందని ఆ సమయాన్ని సమాజ సేవ కోసం వినియోగిస్తే ఎంతో సంతృప్తిగా ఉంటుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ టెస్కోలో జనరల్ మేనేజర్ ఫైనాన్స్ మేనేజర్ అడ్మిన్ గా సుదీర్ఘకాలం పనిచేసిన ఎం రఘునందన్ రావు ఉద్యోగులందరి అభిమానాన్ని పొందారని ముఖ్య అతిథిగా పాల్గొన్న శైలజ రామయ్యార్ అభినందించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా టెస్కో సంస్థను అభివృద్ధి చేయడంలో రఘునందన్ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం ఆప్కో నుండి టెస్కో సంస్థగా ఆవిర్భవించిన తరుణంలో ఎదురైన అనేక సవాళ్లను ఎదుర్కొంటు సంస్థ అభివృద్ధికి కీలకపాత్ర పోషించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేతజౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ లు ఎం వెంకటేశ్వరరావు,ఇందుమతి, డిప్యూటీ డైరెక్టర్ నాగలత, టెస్కో మార్కెటింగ్ ఓఎస్డి రతన్ కుమార్, టెస్కో ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ హిమజా కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్లు సందీప్ జోషి,నంద చారి, టెస్కో టెలివిజన్ మార్కెటింగ్ అధికారులు కళింగారెడ్డి,వెంకటేశ్వర్లు, జనార్ధన్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా టెస్కో సంస్థ తదుపరి ఫైనాన్స్ జనరల్ మేనేజర్ కళింగ రెడ్డి అడ్మిన్ జనరల్ మేనేజర్గా మాధవిలకు పూర్తి అదనపు బాధ్యతలతో శైలజ రామయ్య నియమించారు.

# చిన్నారుల చేతిలో మొబైల్ కాదు.. పుస్తకం ఉండాలి



## విజ్ఞానానికి విత్తనం చిన్నారుల గ్రంథ పఠనం

## మార్కుల కోసం పాఠ్యపుస్తకాలు చదివినా సమగ్రాభివృద్ధికి విలువైన గ్రంథాలు చదవాలి : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** చిన్నారుల చేతిలో మొబైల్ కాదు.. పుస్తకం ఉండాలని, విజ్ఞానానికి విత్తనం గ్రంథ పఠనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వారానికి ఒక రోజు విద్యాసంస్థలన్నింటిలోనూ ఒక ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనాన్ని అలవాటు చేసేలా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమంస - హైదరాబాద్ నుండి అమరావతికి పుస్తకంతో బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బస్సు యాత్ర చేరుకుంది. ఆ బస్సు యాత్రకు కలెక్టర్ లక్ష్మీశ స్వాగతం పలికారు. బస్సుయాత్ర చేస్తున్న పుస్తక ప్రేమికుల్ని, రచయితల్ని, ఉద్యమకారుల్ని ఆత్మీయంగా పలకరించారు. బస్సు యాత్ర విశేషాలను ఉద్యమ సారథి మంచికంటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరిగిపోయిన మొబైల్ కల్చర్ ను తగ్గించాలంటే బుక్ రీడింగ్ ఒక్కటే మార్గమన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు బాగా పెంచాలన్నారు. వాళ్ళను గ్రంథాలయాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఉద్యమిస్తున్న మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులందర్నీ అభినందించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలోనూ విద్యాలయాల్లో వారానికి ఒక్కరోజు పాఠ్యాంశేతర పుస్తకాలను చదివే విధంగా ఒక సెషన్ ఏర్పాటు చేసేలా ఉపాధ్యాయుల్ని ప్రోత్సహిస్తామన్నారు. అవకాశ మున్న పార్కుల్లో మినీ మొబైల్ గ్రంథాలయాల ఏర్పాటు గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా 'జయహో పుస్తకం' పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నవ మల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకటరమణ సారథ్యం వహించారు. కార్యక్రమంలో మంచికంటి, బండారు విజయ, కాసుల రవికుమార్, సీఏ ప్రసాద్, కాంతి నల్లూరి, పైడిమర్రి విజయ, కందుకూరు రాము, కస్తూరి ప్రభాకర్, కాసుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




## స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోండి

**గూడూరు మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పంచుకొని ప్రణాళికాబద్ధంగా చదవడం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అంగులూరు డైట్ అధ్యాపకుడు మద్ది బాబూ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండలంలోని తరకటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు ఏకాగ్రతతో సన్నద్ధం కావాలని, ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా జరుగుతున్న అన్ని పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సంసిద్ధులై రాయాలన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిన్నీ మిల్స్‌ని తిరిగి ప్రారంభించాలి

### బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇండస్ట్రియల్ ఎస్టేట్లో ఉన్న బిన్నీ మిల్స్‌ని తిరిగి ప్రారంభించి వందల కుటుంబాలకు జీవనోపాధిని కల్పించాలని చిన్న పరిశ్రమల శాఖ అధికారిని కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో బిన్నీ మిల్స్ ఉన్న పుడు దాదాపు 300 నుంచి 400 కుటుంబాల కు జీవనోపాధిగా ఉండే దని, కానీ అధికారులు కొన్ని కారణాల చేత దానిని మూసివేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి దాన్ని పోర్టు ఆధారిత పరిశ్రమల్లో భాగంగా తిరిగి ప్రారంభించి,అందుకు కావలసిన సామాగ్రిని బిన్ని మిల్స్‌కు అందజేసి, పునరజీవం కల్పించి వందల కుటుంబాలకు జీవనోపాధిని కల్పించాలని చిన్న పరిశ్రమల శాఖ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కె. నాగేశ్వరావు,మనోజ్ కీ బీ.సీ సంక్షేమ సంఘం తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న బి. సి నాయకులు జన్ను గోవింద, భోగిరెడ్డి సుభాని, జోగి శివ, బెల్లంకొండ రవి, చెబోయిన కోటేశ్వరరావు, యం రాంరాజు, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## ఘంటసాల ఎస్ఐ కలసిన పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు ఇటీవల ఘంటసాల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వేమన చందనను ఘంటసాల మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి డైరీ బహుకరించారు. మండలం పాస్టర్లు ఫెలోషిప్ ప్రెసిడెంట్ సునీల్ మొండితోక, సెక్రటరీ మట్టా సునీత్, జాయింట్ సెక్రటరీ చిన్నం దయాకర్ వెస్లీ, ట్రెజరర్ కొల్లూరి సోమయ్య, సభ్యులు జయపాల్ పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999